

శ్రీ బొబ్బిలి మహారాజావారివలన
వెలమవారి హితార్థము
వ్రాయబడిన యుపన్యాసము.

[illegible]बिलि महाराजवारिवलन
[illegible]लमवारि हितार्थमु व्रायबडिन
युपन्यासमु.

Sri Ranga aya [illegible] ili 1915-

Presented by
Maharaja of Bobbili
GCIE

16.8.1922

శ్రీ

శ్రీకృష్ణ.

30

శ్రీ బొబ్బిలి మహారాజావారివలన
వెలమవారి హితార్థము
వ్రాయబడిన యుపన్యాసము

వెలమవారలమను మేమందరము సచ్ఛూద్రులమ నియు, మఱికొందరు వాదించుటలో పూర్వము మన ము క్షత్రియులమనియు కొన్ని కారణములవలన య జ్ఞోపవీత ధారణాదులను మానినను నితర శూద్రు లకంటె హెచ్చుగా గర్మల నాచరించుచున్నామని యు వాదించిరి, పయి నుదహరింపబడిన రెంటిలో నే విధమయినను మనయొక్క మర్యాదగల నడువడి యే మనల నింత గౌరవస్థితికి దెచ్చినది. కావున దా నిని మనము మనయొక్క యశ్రద్ధచే [illegible] ర్యాదనేకా పాడుకొనుచుండవలెను. మరియు నారోగ్యమును గ విద్యను గమనించుకొని విద్యావంతుల [illegible]

వృద్ధిలోనికి రాగోరుచున్నాను.

నేను బాల్యమున బాల్బిలికి వచ్చినపుడున్న మాతండ్రి తాతలును నాడువారును రూపవంతులుగను నారోగ్యవంతులుగను దృఢోన్నత శరీరులుగను నుండిరి వారు. ఇప్పుడు మీలో పయినిజెప్పినమూడుగుణములును క్రమముగ క్షీణించుచున్నవి ఇందుకు గారణములు. మీలో ననేకులు శరీర వ్యాయామము జేయనే చేయరు-ఇది మొదటిది మరియు నారోగ్యమును వృద్ధి నొందించు పనులను జేయక యున్నారు ఇట్టియది కాక బాల్యవివాహము, మించిన స్త్రీసాంగత్యము, త్రాగుట, విపరీతముగ చుట్టలు త్రాగుట, మొదలగునవి. కావున మీ మేలుకొరకు కొన్ని విషయములు చెప్పబోవుచున్నాను. సావధాన చిత్తులయి గమనించెదరని నమ్ముచున్నాను.

మొదటిది మతము.

కాలమువార లాదినుండియు విష్ణుభక్తులని [illegible]
[illegible]లో సందేహములేదు. [illegible] [illegible]

లో నివసించుటచే శివార్చన చేయుచున్నను ఉద
యకాలమున తిరుమణి శ్రీచూర్ణములను ధరించుచు
న్నారు. ఇటీవల మనవారిలో ననేకులు శ్రీవిశిష్టా
ద్వైత మతావలంబకులయినారు. ఈమధ్యనాచే ర
చింపబడిన శ్రీవిశిష్టాద్వైత మతము, అను చిన్న పు
స్తకమును మనవారందరు జదువగోరుచున్నారు.
అందువలన నామతము సులభముగ బోధపడగలదు.
అనుసరింప బడగలదు. ప్రతిదినము నుదయమున స్నా
నాత్పరమున లేదా స్నానముచేయ నసమర్థులగువా
రు భోజనాత్పూర్వము మనకు నిశ్చితమయిన పుం
డ్రమును కేశవాది నామోచ్చారణ పూర్వకముగా
ధరింపవలెను. ఇపుడు మీలో గొందరు అందముకొ
రకని నామమును విడిచి శ్రీచూర్ణమును మాత్రము
ధరించుచున్నారు. మరికొందరు నవనాగరికుల మని
యా శ్రీచూర్ణ ధారణమునుగూడ జేయుటలేదు. బొ
ట్టు అనునది అందముకొరకుగాను ఏర్పడినదికాదు. మ
రి యేమియనిన మతసంప్రదాయపు చిహ్నమై యు
న్నది. మనము విష్ణుమతస్థులము గావున మనకు ని
శ్చితమయిన పుండ్రమును బ్రతిదినము ధరించుచుండ

కలెను- హిందూమతస్థులందరికిని విహితమయిన శిఖ
ము (జుట్టు) మీలో కొందరుంచుటలేదు. ఇది తప్పు
జుత్తు అనునది వైదిక కర్మలకు సంబంధించి యున్న
ది- కర్మలుచేయుట తటస్థమయినపుడు కావలెనని
యంటే అప్పటి కప్పుడు జుత్తు మొలచునా! కావున
హిందూమతస్థులకు ప్రధానములగు బొట్టును జుత్తు
ను నుంచుకొనుచుండవలెను- పిల్లలకు బాల్యమున
లేకపోయినను కండెండు సంవత్సరములు వెళ్లిన పి
దప జుత్తు నుంచుంచు చుండవలెను.

మీలోగొందరు పండ్లను బాగుగ తోమక పోవుటయే
కాక పండ్లకు కప్పును వేయుచున్నారు- దంతముల
ను బాగుగ శుభ్రపరచవలెను- అవి శుచిగా లేనియె
పుడా మనుష్యుని మాట సరిగానుండునా! లోగడ వి
వాహకాలమున వధూవరుల పండ్లకు కప్పువేయుట
గలదు- ఈయాచారము తురుష్కుల యనుబంధము
హెచ్చుగ గలిగియుండు కాలమున వారినుంచి తీ
సుకొన బడియున్నది- అది యిక్కాలమునకు సరియ
యినది కాదు గావున మానవలెను. అటులనే ము
య్యాడువారికి చెవులకు హెచ్చుగ కుట్లుకుట్టుదురు,

4- ఇటీవల మదరాసు వాడుకను బట్టి మీదకుట్లు స
తమ్మెకు మధ్య నొకకుట్టును గూబలో కుట్టును గు
ట్టుచున్నారు- ఇది బాగుగ లేదు. ఇప్పుడండ మెరిగిన
వారు తమ్మెకొక కుట్టును మీదచెవికి రెండుకుట్లును
మాత్రమే కట్టుచున్నారు. మగవారు కాలివేళ్లకు
కొందరుచుట్లను బెట్టుట బాగుగ లేదు. మరియు మా
టలో కన్యలు రజస్వలలయినప్పుడు బహిరంగముగ
వేడుకలు చేయుట మర్యాదగా గనబడదు.

చుట్టలు త్రాగుట.

మరియు మీయారోగ్యమును గూర్చికొంత
చెప్పవలసి యున్నది. అనేకులగు డాక్టరులు పదు
నెనిమిది సంవత్సరముల వయస్సులోగా చుట్టలుమొ
దలగువానిని త్రాగగూడదనియు అట్లుచేసినయెడల
శరీరము బాగుగ బెరుగ దనియు చెప్పుచున్నారు. తరు
చుగ చుట్టలు త్రాగుటవలన వారి నేత్ర దృష్టికినిగూం
డను చెరుపు గలుగుచుండును. అటులనే పొగాకు
గుండలో చేయబడిన క్రిల్లి లేదా బీడాలు వేయు
చుండుట వలన గుండెకు చెరుపు గలుగును. అదువా

చుట్టలు కాల్చుట తప్పనిదై యున్నది. వారిలో వృద్ధులగువారు శ్వాసరోగము కొరకు ఔషధరీత్యా వాడుక చేసినం జేయవచ్చును. అంతియాకాని పదునెనిమిది వత్సరముల వయస్సుకు లోబడిన మగపిల్లలును. ఆడువారు ఎప్పటికిని చుట్టలు త్రాగకుండుటను గౌరవతగ చూచుచుండవలెను. బహిరంగముగ చుట్టలు త్రాగుట మన హిందూపుత్రులలో మర్యాదయని యెంచబడదు. కావున పదిమంది చేరు చోటులను వీధుల వెంబడి నడచు నపుడును వాహనములమీద పోవునపుడు గ్రామముల మధ్యను చుట్టలు కాల్చుట మానవదగియున్నది.

త్రాగుట.

పూర్వకాలము మనదేశములో యుద్ధములకు పోవువారు పుష్పాసవములను దీసికొని వెళ్లినట్లు కానవచ్చుచున్నది. కాని త్రాగుట, నిషాచేయు పదార్థములు అనగా సారాయి భంగు మాదుము మొదలగునవి తినుట, దమ్ము మద్యము త్రాగుట, కొత్త

దూషితమై యున్నది. ఇప్పుడు త్రాగుట యన్నిజా
తులలోను బలపడుచున్నది, అందు పశ్చిమదేశపు
విస్కీ బ్రాందీలకుసరి త్రాగుట యొక్క ఫేషను క్రిందికి
దీసికొనుచున్నారు. పశ్చిమ దేశస్థులు ఆదేశములు చ
ల్లని ప్రదేశము లగుటవలన కొంతవరకు వేడిమి శరీ
రములకు కలుగుట కొరకు త్రాగెదరు. మరియు
వారలు భుజించు బలమైన ఆహారములు, వారి చేయు శరీ
ర పరిశ్రమలు మనలో లేవు కావున వానిని మనము
త్రాగి, నిశ్శరీరపరిశ్రమ మేమియు జేయక నిదురబో
దినమెల్ల చేయుచుండుటవలన అనేకములగు జ
బ్బులు కలుగును. గుండెను మస్తిష్కమును చెడగొ
ట్టును. అజీర్ణమును గలిగించును. నరములయొక్క
శక్తిని క్షీణింపజేయును. అట్టివారికి బుట్టినబిడ్డలు బ
లహీనులయి యుందురు. కావున యెవరెప్పుడును వి
షాచేయుతలంపుచే కలిగియుండరని మిమ్ములను సంతు
గ గోరుచున్నాను. మితముగ త్రాగుట తప్పులేదను
పశ్చిమదేశస్థులలో కొందరును అమెరికాలో కొంద
రును సంఘములుగనేర్పడి త్రాగుట మానుకొనుచు
న్నారు. మనదేశమునకును మనశరీరములకును సరి

పడనివియు మనశాస్త్రముచే మహాపాతకములయినవి
యుండగు నిషేధించనిని మనమేల విసర్జించవల
తెనో మీరే యోచింపుడు. విశేషముగ తాగినటువ
ంవి ప్రాణహానియు గలుగును. హత్యలన్నిటిలో నా
త్మహత్యకు పెంపుదోషముగలదు. అట్టి ఆత్మహత్య
లో తాగి చచ్చుట యతినీచమైన పనియైయున్నది.
లోకులు నిందింపగ నిందింతురు-

జూదములు

జూదములాడుట కూడదని గాని అది యొక్క చె
డినవారు ఫలాహారనియు మనగ్రంథములలో వ్రై
వ్రాయబడియున్నది. అందు కోడిపందెము ఆటసీదప్లు జూ
దము, కోడిపందెములు మొదలగు జూదములాడువా
రిని దొరతనమువారు శిక్షించుచున్నారు. తగుమను
ష్యులగువారు కోడిపందెము లాడువారిని అల్పుల
తోపాటుగ ఎంచుచున్నారు. కావున నది గౌరవము
నే ప్రధానముగ కాదుకొను వెలమవారికి కూడని
పనియైయున్నది.

వివాహములు

ఇప్పుడు మనవారిలో వివాహములు ఈడు జోడులనుబట్టియు రక్తసంబంధముల విచక్షణనుబట్టియు జరుపబడుచుండినట్లు కానరాదు. వరుడు కొన్ని మాసములు లేదా కొన్నిదినములు కన్యకకంటె పెద్దవాడయిన జాలునని వివాహములు చేయుచున్నారు. బ్రాహ్మణుల వివాహములనుగూర్చి మనశాస్త్రములయందు చెప్పబడుటలో కన్యావరుల కెనిమిది సంవత్సరములు హెచ్చుతగ్గుండవలెనని యొకచోటనున్నది. అంత లేకపోయినను మూడు నాలుగు వత్సరములయిన తారతమ్యము ఉండవలెను. ఉదాహరణము. పదునాలుగు సంవత్సరముల రజస్వలయగు కన్యకు వరుడు పదియేడు లేక పదునెనిమిది వత్సరముల యీడుగలవాడయి యుండవలెను. నేనొకసారి డాక్టరుల సభగా హిందూదేశమున్న దేశముకుటచే పదునెనిమిది వత్సరములు వెళ్లినపిదప మనదేశపు వారు రజస్వలయగు కన్యను వివాహమాడవచ్చునని చెప్పియున్నారు. కావున నిటువంటి పదునెనిమి

వత్సరములు దాటినమీఁద మగవారలకు ఎనిమిదేండ్ల ఆడుపిల్లలకు వివాహముచేయుట సముచితము. మాలో రజస్వలాపూర్వవివాహ నిబంధ లేదు కావున రజస్వల లయినపిదపనే కన్యలకు వివాహము చేయవలెను.

ఇక రక్తసంబంధవిషయము చెప్పవలసి యున్నది. సమిష్టికి రక్తసంబంధము నిండుమూరముగ గలవారు వివాహమాడుట శ్రేష్ఠతమము. అందువలనఁ గదే మేనరికము దూష్యమైనది. ఏల యనిన తానును దనసోదరియు నేకగర్భజనితులగుట వలన దమ యిరువురిరక్తము నొకటియే, అట్టివారిబిడ్డల సంబంధము నించుమించుగ నేకవిధమై యుండును. తనసోదరి పుత్రికరక్తము తనరక్తమయియే యున్నది. కావున నాబిడ్డను దనపుత్రునకు చేసికొనుటలో నాక్షేపణమున్నది. తక్కువ జాతులవారిలో కొందరు సోదరీ పుత్రికనే వివాహమాడుట గలదు. ఇది కడుదూష్యము. ఏలయనిన ఏకగర్భజనితులగువారి బిడ్డలరక్తము స్వసంతానములో లెక్కింపబడవలసి యున్నది. అందువలననే కదా సోదరుల బిడ్డలకితర

ము స్వసమారులుగను కుమార్తెలుగను భావింప జొ
చ్చుచున్నారు. ఈ రక్తసంబంధమును యోచించుటచే
మహమ్మదీయులలో సోదరుల బిడ్డలు పరస్పరము వి
వాహము చేసికొనుట గలదు. అనగా తనభార్యయు
త సోదరుని భార్యయు వేరు వేరు గర్భములందు జ
న్మించుటవలన వారి గర్భములలో బుట్టిన శిశువులకు ర
క్తసంబంధము దూరముగ యుండునని భావించుచున్నా
రిరి. ఇదియంత బాగేగాని గోత్రాదులుగల మనహిం
దూమతస్థులకు పీలుపడదు.

గౌరవప్రవర్తన ముఖ్యముగ గల మనలో శాస్త్ర
దూష్యములగు వరశుల్కములును అరుదుగ కన్యా
శుల్కములును దీసికొనుట నవీనముగ జరుపబడుచు
న్నది. ఈనవీనాచారము బాగుగలేదు. గావున మీ
రీవిషయము బాగుగ యోచించుకొని సవరించుకొన్నా
రని యెదురని నమ్ముచున్నాను.

విద్యావిషయము

నేను బాల్యమునకు వచ్చునప్పటికి బంధువులలో దక్షి
ణదేశములలో విద్యనేర్చిన వారెవ్వరును లేరనియే

చెప్పవచ్చును హిందువులలో ఇప్పటివారికి
వు చదువులనులేవు- స్కూలునకంపి చది
ని నేను మొదట ప్రోత్సాహముచేయగా
ల్లలతోపాటు సమానముగా మాపిల్లలు
లమీద కూర్చుంటారా అని యాక్షేపించిన
టుపయిని అనేకపర్యాయములు పెద్దవారిని
బోధపరచగా తుదకు అంగీకరించి చదివింప
చిరి. నేనిపటికి వచ్చుసరికి వెంమవారిలో బి.ఏ
రుతప్ప మరియెవ్వరును ఉద్యోగములలో లేరు.
డసేకులు మాయుద్యోగములలోనున్నారు.
మేము మీలో చదువుకొన్నవారికే బహుమాన
నుద్యోగము లిచ్చుచున్నాము- మాయిలాకాలు
కాని మరికొందరు సర్వకళాశాలా పరీక్షలలో
తార్థులయియున్నారు. వారిలో నొకరిద్దరిని
ప్రోత్సాహపరచినను గవర్నమెంటు సర్వీసులో ప్ర
వేశించి యుండనందుకు చింతగనున్నది. నవీనముగ
నిద్దరు గోదావరిజిల్లావారు సీమకుపోయి బా
రీక్షలో కృతార్థులయి వచ్చినారు. ఇదిగదుల్లా
ఎవరు ఏవిద్యలునేర్చినను ఆవిద్యలకు తగినప

బహిపేశింది వృద్ధిలోనికి రాఁగోరుచున్నాను.

విధేయత.

ఇతరవారిలో తనకుమించిన మర్యాద గలవారి యెడ్డ చూపవలసినంత విధేయతను గనబరచుట లేదు. ఎదుటివారి స్థితికంటె కొంచెము హెచ్చుగ నాదరించుటచేత తనకు గౌరవముగలదు. ఒకరివలన దనస్థితికంటె హెచ్చుగౌరవమును గోరఁగూడదు. అట్లుకోరుటచే తన స్థితియెంతమాత్రము హెచ్చదు. ఒకరుచేయు గౌరవమువలన దనస్థితి హెచ్చునని తలంచెదు వారికి వారికిదగినంత గౌరవమునే చేయవలెను గాని హెచ్చుగ చేయఁగూడదు. సమానులు నధికులు తక్కువయినపుడు వారివారికిగల తారతమ్యమును మర్యాదను గనబరచుచునుండ గోరుచున్నాను.

ఈపయి విషయములన్నియు మీయొక్క మేలుకొరకు వ్రాయబడినవి కాపున వానిని జాగ్రత్తగ గమనించుచు మీగౌరవమును గాపాడుకొనుచు వృద్ధిలోనికి రాఁగోరుచున్నాను.

బొబ్బిలి.
22-8-15 V. S. R.